

సూర్య
దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 20 | నవంబర్ | 2024 | పేజీలు : 20



## ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను

# కోటీశ్వరులుగా చేస్తాం

- ఆదాని , అంబానీలను తలదన్నేలా ఉత్తమ వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతాం
- ఇందిరమ్మ ప్రభుత్వం లో 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- రాష్ట్రాన్ని కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలనుకున్నారు
- వరి వేసుకుంటే ఉరి అని చెప్పిన వ్యక్తి కేసీఆర్
- కేసీఆర్ దు:ఖం ఏందో.. భాద ఏందో అసెంబ్లీకి రా చర్చ పెడదాం
- కేసీఆర్ రాడట కానీ ఇద్దరు చిల్లర గాళ్ల ను రోడ్డుపైకి వదిలిండు
- కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వం రాసి పెట్టుకొండి
- అరువై ఏళ్ల తెలంగాణ ప్రజల అకాంక్షలను నెరవేర్చిన తల్లి సోనియమ్మ
- తెలంగాణ ను అపహాస్యం చేసిన తెలంగాణ ద్రోహి మోది
- వరంగల్ అభివృద్ధి చెందితే ఉత్తర తెలంగాణ రూపు రేఖలే మారుతాయ్
- అఖరి శ్వాస ఉన్నంత వరకు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో



4 లో

మహిళా శక్తి మేళాను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి



7 లో

# కాళోజీ యాదిలో...

## కాళోజి కళా క్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజా కవి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆర్ట్ గ్యాలరీ సందర్శన కాళోజి పై నిర్మించిన లఘు చిత్రాన్ని వీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: అద్భుతం ఆవిష్కృతమైంది. కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొడిగారు. జిల్లా ప్రజలు, కళాకారులు, కళాభిమానులు ఎంతో కాలంగా మిగతా 5లో..

## ఎస్‌బిఐలో భారీ చోరీ .. 10 కోట్ల విలువ చేసే ఆభరణాలు అపహరణ

రాయపర్తి మండల కేంద్రంలో జరిగిన సంఘటన

సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు బ్యాంకు అధికారులు

2 లో



# ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను

# కోటీశ్వరులుగా చేస్తాం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 19, మేజర్ న్యూస్, ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజి మైదానంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన్నారు. మొదట ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మా ఆడబిడ్డలకు అంకితమన్నారు. ఆడబిడ్డలు నిండు గా నన్ను అశీర్వదించడం వల్లే ఇవాళ ఈ స్థానం ఉన్నట్లు చెప్పారు. ఓరుగల్లు ఆడబిడ్డలను మంత్రి వర్గంలో ప్రముఖ స్థానం కల్పించినట్లు తెలిపారు. పాలకుర్తి లో ఒక రాక్షసుడిని ఓడించి పాలకుర్తి గడ్డ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేసింది మన ఆడబిడ్డ అని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహిళా అధికారి ఉన్నారని చెప్పారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని గర్వంగా చెప్పుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.టాటా బిర్లాలను తలదన్నేల రాష్ట్రంలో ఆడబిడ్డలను వ్యాపారస్తులను ప్రభుత్వం తీర్చిదిద్దబోతుందన్నారు. మేం నిర్మిస్తే మీరు వచ్చి కొబ్బరి కాయ కొడుతున్నారని ఒకాయన మాట్లాడుతున్నాడని కాళోజి కళా క్షేత్రం పదేళ్లుగా పూర్తి చేయనప్పుడే మీ బుద్ధి బయటపడిందని పేర్కొన్నారు. మీరు పూర్తి చేయలేదు కాబట్టే మేం కాళోజి కళాక్షేత్రం పూర్తి చేశామని చెప్పారు.

### వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి....

చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే వరంగల్ అభివృద్ధికి దాదాపు 6 వేల కోట్లు కేటాయించామని వరంగల్ అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్టేనన్నారు. వరంగల్ ను అభివృద్ధి చేసే వరకు నిద్ర పోయేది లేదని చెప్పారు. పని చేసే వారి కాళ్ల ల్లో కట్టెలు పెట్టొదని వచ్చేసారి డిపాజిట్లు కూడా దక్కవని చెప్పారు. మీరు కుట్రాలు , కుతంత్రాలు చేయొచ్చు మీ కుట్రలను గుర్తించి ఊచలు లెక్కబెట్టిస్తామన్నారు. వరంగల్ గడ్డ పై రైతు డిక్లరేషన్ తో తెలంగాణ లో కాంగ్రెస్ రూపు రేఖలు మారిపోయాయ ని పేర్కొన్నారు. ఓరుగల్లు పోరాటం తో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామన్నారు.

### రాష్ట్రాన్ని కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలనుకున్నాడు...

తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలనుకున్నారని





సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పది నెలల్లో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నాని ఒకాయన మాట్లాడుతున్నాడని పది నెలల్లో తెలంగాణ లో మహిళలు స్వేచ్ఛను పొందారని చెప్పారు. పది నెలల్లో మీ ఇంట్లో నలుగురు ఉద్యోగం కోల్పోయారు తప్ప ఇంకేమి కాలేదని తెలిపారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌసులో ఉండండి కావలసినవి అక్కడికే పంపిస్తామన్నారు. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారని దేశంలో ఎక్కడా ఇంత వరకు ఏ రాష్ట్రంలో ఈ స్థాయిలో వరి ధాన్యం పండిచ లేదని పేర్కొన్నారు. కేసీఆర్ దు:ఖం ఏందో ... ఆయన బాధ ఏందో అసెంబ్లీ రా చర్చ పెడదామన్నారు. ప్రజల్లోకి వచ్చి మాట్లాడు కేసీఆర్ లేవనెత్తిన అంశాలు సహేతుకమైతే సరి చేసుకుంటామని ఆయన రాడట కానీ ఇద్దరు చిల్లర గాళ్ల ను రోడ్డు పైకి వదిలిండు అని అన్నారు. కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వమని రాసి పెట్టుకోండి కేసీఆర్ కాస్కో చూద్దామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

### ఇందిరమ్మ ప్రభుత్వం లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం...

ఇందిరమ్మ ప్రభుత్వం లో 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 22 లక్షల రైతు కుటుంబాలకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానిదేనన్నారు. అనాడు భద్రకాళీ , సమ్మక్క , సారక్క అమ్మ వార్ల సాక్షిగా చెప్పా పంద్రాగస్టులోగా రుణ మాఫీ చేసి తీరుతామని మాట ఇచ్చాం నిలబెట్టుకున్నామని చెప్పారు. ఈ వేదికగా మాట ఇస్తున్నా మిగిలిన అందరికి రుణమాఫీ చేసే బాధ్యత మాదేనన్నారు. మాట ఇస్తే తల తెగపడినా మడమ తిప్పని నైజం కాంగ్రెస్ ది అన్నారు. కనీసం మీకు మమ్మల్ని అభినందించే మనస్సు లేదు కానీ శాపనార్థాలు పెడుతున్నారని పేర్కొన్నారు.

### పది నెలల్లో తెలంగాణ లో మహిళలు స్వేచ్ఛను పొందారు...

పది నెలల్లో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారని ఒకాయన మాట్లాడుతున్నాడని పది నెలల్లో తెలంగాణ లో మహిళలు స్వేచ్ఛను పొందారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదానీ, అంబానీలకే పరిమితమైన సోలార్ పవర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసే స్థాయికి మహిళలు ఎదుగుతున్నారని చెప్పారు. పది నెలల్లో అడ బిడ్డలు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందారని, రూ. 500 లకే అడబిడ్డలు గ్యాస్ సిలిండర్ పొందారని, దేశంలో ఎక్కడైనా రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అర్హులైన ప్రతి పేద కటుంబం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతుందని తెలిపారు.

### తెలంగాణ ను అపహాస్యం చేసిన తెలంగాణ ద్రోహి మోదీ...



తెలంగాణ ను అపహాస్యం చేసిన తెలంగాణ ద్రోహి మోదీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్ మాట్లాడగానే రెండో రోజు కిషన్ రెడ్డి మాట్లాడుతాడని సోనియమ్మ కు గులాం అని కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని అరువై ఏళ్ల తెలంగాణ ప్రజల అకాంక్షలను నెరవేర్చిన తల్లి సోనియమ్మ అని అన్నారు. సోనియమ్మ మా అమ్మ నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు అమ్మ అని అన్నారు. అలాంటి ఆ తల్లి కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన చల్లుకోవడానికి కూడా మేం సిద్ధమని తెలిపారు. ఇది మాకు అవమానం కాదు ఆత్మగౌరమని ఆ తల్లి లేకుంటే తెలంగాణ ఉండేది కాదన్నారు. నీకు ఉద్యోగం ఇచ్చింది సికింద్రాబాద్ ప్రజలకు ఆ ప్రజలకు కృతజ్ఞతగా ఉండు మోదీకి కాదని చెప్పారు. అనంతరం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల ఎదుగుదలకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు మా ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. మా ప్రభుత్వం చేసినవి ఒక సారి చూస్తే విమర్శలు చేసే వారు కళ్లు తిరిగి కింద పడిపోతారని తెలిపారు. వరంగల్ అంటేనే భావ స్వేచ్ఛ అని మహిళా సంఘాలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం దేశ చరిత్ర లో చారిత్రాత్మక నిర్ణయ మన్నారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి లు మాట్లాడారు.



# ఎస్‌బిఐలో భారీ చోరీ .. 10 కోట్ల విలువ చేసే ఆభరణాలు అపహరణ

రాయపర్తి. నవంబర్ 19(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు బ్యాంకు యొక్క కిటికీ అద్దాలు పగలగొట్టి ఇనుప రాడ్లను గ్యాస్ కట్టర్ తో తొలగించి బ్యాంకులో చొరబడ్డారు వెంటనే సీసీ కెమెరాల వైర్లను కత్తిరించి హార్డ్ బాక్సును తీసివేశారు బ్యాంకులో క్యాష్ కు ఒకటి గోల్ కు రెండు లాకర్లు ఉండగా అందులో ఒక గోల్ లాకర్ను గ్యాస్ కట్టర్ తో కత్తిరించి సుమారు 10 కిలోల బంగారు ఆభరణాలను తస్కరించినట్లు అంచనా వేస్తున్నారు గోల్ తో పాటు హార్డ్ డిస్క్ ను కూడా వారితో పాటు తీసుకెళ్లారు మంగళవారం ఉదయం బ్యాంక్ అధికారులు బ్యాంకుకు చేరుకొని ఎప్పటి లాగానే తలుపు తెరిచి చూడగా కిటికీ అద్దాలు పగలగొట్టి ఉండడంతో అనుమానించిన బ్యాంక్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో పోలీసు అధికారులు బ్యాంకు అధికారులతో కలిసి బ్యాంకు వద్దకు చేరుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు బ్యాంకులో ఉన్న లాకర్ను దుండగులు పగలగొట్టి అందులో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు వారు గుర్తించారు దొంగిలించబడిన బంగారు ఆభరణాలు సుమారు 10 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు .గతంలో ఒకసారి ఇదే బ్యాంకులో చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు సమాచారం అప్పుడు దొంగతనానికి పాల్పడిన




వ్యక్తికి ఏమీ దొరకకపోవడంతో బ్యాంకు అధికారులు అప్పుడు ఊపిరి పీల్చుకున్నారు కానీ అప్పటినుండి బ్యాంకు ముందు గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లయితే ఇప్పుడు ఈ బ్యాంకు దొంగతనం జరిగి ఉండేది కాదు కానీ నిఘా వ్యవస్థ నిర్లక్ష్యంగా ఉండడంతో ఇప్పుడు ఈ దొంగతనం జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు

### ఆందోళన చెందుతున్న బ్యాంకు ఖాతాదారులు....

మండల కేంద్రంలో ఉన్న ఎస్బిఐ బ్యాంకులో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు బ్యాంకులో చొరబడి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లడంతో బ్యాంకులో తమ అవసరాల నిమిత్తం బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణం తీసుకున్న ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు మా యొక్క కష్టార్జితమైన బంగారాన్ని మా అవసరం కోసం బ్యాంకులో కుదువ పెట్టి రుణం తీసుకున్నామన్నారు కానీ బ్యాంకులో దొంగతనంతో మా బంగారు ఆభరణాలు ఉన్నట్టా పోయినట్లా అని తెలియడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి మాకు వివరణ ఇచ్చి మా యొక్క బంగారాన్ని మాకు చూపించాలని వారు కోరారు ఒకవేళ దొంగలు బంగారాన్ని అపహరించినట్లయితే దానికి పూర్తి బాధ్యత బ్యాంక్ అధికారులే తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు

### నిందితుల కోసం గాలిస్తున్నాం
### వర్ధన్నపేట సీఐ కొమ్ము శ్రీనివాస్ రావు

రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగు చొరబడి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారని వర్ధన్నపేట సీఐ కొమ్ము శ్రీనివాసరావు తెలిపారు బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు ఆయన తెలిపారు నిందితుల కోసం ప్రత్యేక టీంలు ఏర్పడి గాలిస్తున్నామని అన్నారు ఆయన వెంట రాయపర్తి ఎస్సై శ్రావణ్ కుమార్ వర్ధన్నపేట ఎస్సై రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



నర్సింహుల పేట నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా ఇందిరా గాంధీ 107 వ జయంతి వేడుకలు. మంగళవారం మండల కేంద్రంలోని ఉక్కు మహిళ భారత దేశ తొలి మహిళా ప్రధానని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107జయంతి వేడుకలను నర్సింహులపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ఘనంగా నిర్వహించారు.ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరా నితనాన్ని నిర్మూలించడానికి విశేషంగా కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు.పేదరికాన్ని నిర్మూలించడానికి విశేషంగా కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన నాయకురాలు ఇందిరా గాంధీ అని ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, సల్ల మధు రెడ్డి,చిర్రా సతీష్, బీసీ సెల్ మండలాధ్యక్షులు వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి,కొత్త మధు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభకు భారీగా తరలివెళ్లిన డ్వాక్రా మహిళలు



సంగెం, నవంబర్ 19, మేజర్ సూర్య: ప్రజా పాలనా ,ప్రజా విజ యోత్సవాలు ఇందిర మహిళా శక్తి కార్యక్రమం లో ఆరట్స్ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు సంగెం మండలం నుండి స్వయం సహాయక బృందాల మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల స్పెషల్ ఆఫీసర్ విద్యావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు,ఎంపీఓ కొమురయ్య , ఏపీఎం కిషన్,సెర్ప్ సిబ్బంది పంచా యితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పరమ పవిత్రం కార్తీక మాసం


### ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యానికి మేలు

### హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ

### పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్

### కోటగుళ్లలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

గణపురం( రూరల్) నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:కార్తీక మాసం ఎంతో పవిత్రమైందని ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆయన గడప సముద్రం సరస్సు కట్ట పై కొలువైన దక్షిణముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లలోని గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాయి చైతన్యను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో



ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.







## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ

ఆత్మకూరు, నవంబర్ 19,(సూర్య న్యూస్): వరంగల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నాడని సర్పంచ్ లు వారికి రావలిసిన బిల్లుల గురించి ఎక్కడ ఆందోళన చేస్తారోనని భయపడి ఆత్మకూరు పోలీసులు మండలంలోని బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లను రాత్రి 12.00 గంటలకు నిద్రలోంచి లేపి అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని,ఇలా దౌర్జన్యంగా అరెస్టు చేస్తే గ్రామాల్లో ప్రజలు తిరుగబడతారని, బేషరతుగా వారిని విడుదల చేయాలని ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారానికే ఫోరం ఏర్పాటు

### విద్యుత్ సమస్యల పై సిబ్బంది స్పందించకపోతే జరిమానా

### చైర్ పర్సన్ ఎస్ వి వేణుగోపాలచారి

### గణపురంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

గణపురం (రూరల్) నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:వినియోగదారుల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫోరం ఏర్పాటు చేయ డం జరిగిందనివిద్యుత్ సమస్యల పై సిబ్బంది సకాలంలో స్పందించకపోతే జరిమానా విధించడం జరుగుతుందని సిజిఆర్ఎఫ్ 1 టి జి ఎన్ పి డి సి ఎల్ వరంగల్ చైర్ పర్సన్ ఎస్ వి వేణుగోపాలచారి అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుండి పలు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ లోకల్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ,



సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు. సర్వీస్ రద్దు కు సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమకు ఫిర్యాదులు అందించాలని ఆయన అన్నారు. క్షేత్రస్థాయి ఫిర్యాదుల పై విద్యుత్ సిబ్బంది స్పందించకపోతే తమను సంప్రదించి సమస్య తెలిపితే వెంటనే పరిష్కరించేలా చూస్తామన్నారు.



విద్యుత్ సమస్యలపై స్పందించని సిబ్బందికి జరిమానా విధించి అందుకు సంబంధించిన మొత్తాన్ని వినియోగదారుని ఖాతాలో జమ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పీడీసీఎల్ టెక్నికల్ మెంబర్ రమేష్, ఆర్ చరణ్ దాస్ ఫైనాన్స్ మెంబర్, ఎం రామారావు ఇండిపెండెంట్ మెంబర్, ఎస్ సి మల్సూర్ నాయక్, డిఈ పాపిరెడ్డి, ఏడిఈ నాగరాజు, ఏవో యు రాజ్ కుమార్, ఏఈలు కే వెంకటరమణ, విశ్వాస్ రెడ్డి, సురేష్, సబ్ ఇంజనీర్ లు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవాల ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

జనగామ అర్బన్, నవంబర్ 19 , మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన విజయోత్సవాలపై ఏర్పాటుచేసిన రెండు ప్రచార వాహనాలను మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ప్రజాపాలన విజయోత్సవాలు-2024 లో భాగంగా ఈ నెల19 నుండి డిసెంబర్ -7 వరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో కళాయాత్ర కొనసాగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జనగామ డివిజన్ కు 11మంది, స్టేషన్ఘన్పూర్ డివిజన్ కు 10 మంది మొత్తం 21 మంది కళాకారులకు 2 వాహనాలను ఫ్లెక్సీ బ్యానర్లతో, మైక్ సిస్టంలతో ప్రచార వాహనాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ప్రచార వాహనాలు ప్రజా పాలన విజయోత్సవాల పై నవంబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 07వ తేదీ వరకు జనగామ జిల్లా లోని జనగామ, స్టేషన్ ఘనపూర్ డివిజన్ లల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళాశక్తి , గృహ జ్యోతి, గృహ లక్ష్మి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు , యువతకు ఉద్యోగ అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూల్స్, స్వయం సహాయక సంఘాలకు రుణాల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె.శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

**జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన**

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్19,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా మంగళవారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీరబ్రహ్మాచారిలు ప్రారంభించారు.ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని మహబూబాబాద్ ,మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటీలు,18 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనరసయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో ప్రచారం చేయనున్నారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, డి సి ఓ వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్, డిహెచ్ఓ మరియన్న, డీఏవో విజయనిర్మల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి మేళాను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని ఆరట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో వివిధ జిల్లాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రు లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ క్రమంలో పెంబర్తి హస్తకళలు, చెక్క ఎద్దుల బండ్లు, చేర్యాల నకాషి పెయింటింగ్స్ అండ్ మాస్క్స్, ఇంటి అలంకరణ వస్తువులు, చేనేత వస్త్రాలు, నారాయణపేట చీరలు, తదితర స్టాళ్లను పర్యవేక్షించి, ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను, వారు చేస్తున్న బిజినెస్ గురించి , టర్నోవర్ తదితర వివరాలను స్టాళ్ల నిర్వాహకులను ముఖ్య మంత్రి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి , రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంత కుమారి, మేయర్ గుండు



సుధారాణి,వరంగల్ ఎంపీ కావ్య,బలరాం నాయక్,శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ లు బస్వారాజు సారయ్య, తీన్మార్ మల్లన్న, వరంగల్, హన్మకొండ కలెక్టర్ లు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# సర్వే హెల్ప్ లైన్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నీటి సమస్య పరిష్కారానికి చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్ నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు హెల్ప్ లైన్ నంబర్ 8978180036 ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం





మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం వెలిశాలపల్లి రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలో నీటి సమస్యలపై స్థానికులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించారు. నీటి ట్యాంక్ పరిశీలించి, సరఫరా కోసం విద్యుత్ మోటార్లు ఏర్పాటుతో వీధి లైట్లు ఏర్పాటుకు విద్యుత్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి కళాక్షేత్రం ప్రారంభం







మొదటి పేజీ తరువాయి..

ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వీకరించారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కుడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.30 కి సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబం దించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కళాక్షేత్ర భవనాన్ని ప్రారంభించారు. అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తు లో కాళోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజి జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆడిటోరియం లో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి విక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు ముఖ్యమంత్రికి పుష్పగుచం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలో షిప్ సభ్యులు, స్థానికి పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రిని కలిశారు. అక్కడ నుండి నేరుగు ఆరట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధ్యాహ్నం 3.35 ని బయలుదేరారు.

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

కాళోజి కళాక్షేత్రం ప్రారంభం – 90 కోట్లు ,అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన 4170 కోట్లు ,నార్కోటిక్ పోలీస్ స్టేషన్ 12 లక్షలు ,నయీమ్ నగర్ బ్రిడ్జి 8.30 కోట్లు,వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన 3 కోట్లు,పాలిటెక్నిక్ కళాశాల 28 కోట్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఆర్ అండ్ ఆర్ లేఔట్, 863ఇందిరమ్మ ఇండ్లు, ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం కు 160.3 కోట్లు ,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ టౌన్షిప్ ఆవరణలో పిహెచ్సి , ప్రైమరీ స్కూల్, పశు వైద్యశాల కు13 కోట్లు, వరంగల్ పట్టణ రహదారుల అభివృద్ధి కి 49.50 కోట్లు,పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ కు 65.0 కోట్లు,కాకతీయ మెగా



టెక్స్టైల్ పార్క్ లో మౌలిక సాధుపాయల కల్పనకు 11.6 కోట్లు, వరంగల్ ఎల్ బి నగర్ లో ఉర్దు భవనముకు 1.50 కోట్లు కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మధుసూధనాచారి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరి చందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, లు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### ప్యాడి క్లీనర్లు, టార్ఫాలిన్లు రెండు రోజుల్లో సమకూర్చాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం (రూరల్) నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్యాడి క్లీనర్లు, టార్ఫాలిన్ లు రెండు రోజుల్లో సమకూర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మంగళవారం గణపురం మండలంలోనిగాంధీ నగర్, మైలారం, కర్కపల్లి భూపాలపల్లి మండలంలోని వెలిశాలపల్లి, కమలా పురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. పాడి క్లీనర్లు, టార్ఫాలిన్లు ఏర్పాటులో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని మార్కెటింగ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ప్యాడి క్లీనర్ నేను చూడలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు



రోజుల్లో ఏర్పాటు చేయకపోతే మార్కెటింగ్ ఎండికి పిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నా యా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు రాసులు ఉన్నాయని ఎన్ని రోజుల క్రితం ధాన్యం. కొనుగోలు కేంద్రాల కు తెచ్చారని, నిల్వలు ఎందుకు ఉన్నాయని రైతులు గోనె యాదయ్య, ఉల్లోజి మొగిలిని అడిగి



తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం తెచ్చామని తేమ శాతం 17 రాకపో వడం వల్ల నిల్వలు ఉన్నాయని రైతులు తెలిపారు. గన్ని సంచులు కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ట్రక్ షీట్ పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరణ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో 20 టార్ఫాలిన్లు సిద్ధంగా ఉంచాలని చెప్పినప్పటికీ కేవలం 9 మాత్రమే అందుబాటులో ఉంచారని అకాల వర్షాలు వస్తే పరిస్థితి ఏంటని డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అందుబాటులో లేకపోవడంతో ఫోన్ మాట్లాడి ప్యాడి క్లీనర్లు, టార్ఫాలిన్లు



అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం రాసులను పరిశీలించి తేమ శాతాన్ని పరిశీలించారు. ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యం కొనుగోళ్ళు లో జాప్యం చేయొద్దని సూచించారు. కోనుగోలు చేసిన ధాన్యం నిలువ లేకుండా తక్షణమే ట్యాగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఓపిఎమ్మెస్ చేయడం వల్ల నిధులు సకాలంలో జమ అయ్యేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడి విడిగా ఉండాలని గుర్తించచడానికి వీలుగా గన్ని సంచులపై సన్నరకానికి ఎరుపు, దొడ్డు రకానికి ఆకుపచ్చ రంగు గుర్తులు వేయాలని తెలిపారు. ధాన్యం రవాణా చేసే సందర్భంగా ముందస్తు సమాచారం. మిల్లర్ లకుఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ మంగిలాల్, గణపురం, భూపాలపల్లి తహశీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు, సహకార శాఖ మానిటరింగ్ అధికారి రాజు, సీఈఓలు సురేష్, రవీందర్, కేంద్రం ఇంచార్జి భరత్ తదితరులున్నారు.



## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**230 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం**

**నిందితుడికి రిమాండ్**

**వివరాలు వెల్లడించిన ఎస్ఐ అశోక్**

గణపురం నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మంగళవారం తెలిపారు. గణపురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ వివరాలను వెల్లడించారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో 1000 క్వార్టర్స్ సమీపంలో పున్నం అజయ్ కుమార్ అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రంలోని మల్కానగిరిప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి తెచ్చిఅవసరమున్న వ్యక్తులకు అధిక ధరలకు అమ్ముతున్నాడనే పక్క సమాచారఃతో తమ సిబ్బందితో వెళ్లి 1000 క్వార్టర్స్ ఎదురుగా ఉన్న బస్సు షెల్టర్ వద్ద పున్నం అజయ్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. తనిఖీ చేయగా అతని వద్ద 230 గ్రాముల ఎండు గంజాయి దొరకగా వెంటనే పంచుల సమక్షం లో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ సమావేశంలో గణపురం రెండవ ఎస్ఐ పోరిక లాల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## హనుమకొండ లో సీఎం ప్రోగ్రాం కు బయలుదేరిన

## 270 మంది సమైక్య మహిళా సభ్యులు



నర్సింహుల పేట నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్. హనుమకొండ లో సీఎం ప్రోగ్రాం కు బయలుదేరిన 270 మంది సమాఖ్య మహిళ సభ్యులు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల నుండి హనుమకొండలో ముఖ్యమంత్రి గారి ప్రోగ్రాం కు (6) బస్సులలో నర్సింహుల పేట, పెద్దనాగారం, వంతడుపుల, కొమ్మలవంచ, కౌసల్య దేవి పల్లి, ముంగిమడుగు గ్రామాల నుండి సుమారు 270 మంది సమాఖ్య మహిళా సభ్యులు తరలి వెళ్లారని తహసిల్దార్ నాగరాజు, ఎస్ ఐ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో మాధవి, ఎంపీ ఓ యాకయ్య, ఐకెపి వీరన్న,భీముడు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇది ప్రజాపాలనా పోలీస్ పాలన

**నిర్బంధాలతో నడిచే ప్రభుత్వాలు కాలగర్భంలో కలవడం ఖాయం**

**అర్ధరాత్రి మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులు**

**పాలన చేతకాక పెండింగ్ బిల్లులు చెల్లించకుండా**

**సీఎం రాక పేరుతో సర్పంచుల అక్రమ అరెస్టు పిరికిపంద చర్య**

**మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,**

**మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య**

ఖానాపురం నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఖానాపురం మండలంలో అర్ధరాత్రి అక్రమంగా మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, భూక్య పద్మావతి- వెంకన్న, భూస రమ-అశోక్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకరాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలను పడకేసి రాష్ట్రాన్ని రావణకాష్టగా చేస్తూ రాక్షస ఆనందం పొందుతుందని అన్నారు. ప్రజాపాలన అని చెప్పి రాష్ట్రంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని ఎక్కడికక్కడ నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ వివాహక శైలిని ప్రజలు గమనించాలని కోరారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏం ఒరగదీసారని విజయోత్సవ ర్యాలీలో నిర్వహిస్తారన్నారని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధుకు రాం.రాం, ఆసరా పింఛన్లను అటుకెక్కించింది, సబ్సిడీ గ్యాస్ గోవిందా, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2500 అడ్రస్సే లేదని మరిన్ని పథకాలను ఎగనామం పెట్టి విజయోత్సవ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని దీనికి బదులు కాంగ్రెస్ పార్టీ వైఫల్యోత్సవ సభలు నిర్వహించాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే 10 సంవత్సరాల



అవినీతిని మూట కట్టుకుంటూ దళిత, గిరిజన, బీసీ వర్గాలపై అజమాయిషీ చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ బలవంతంగా భూములు గుంజుకుంటుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మంచి చేసే పనులు చేసి బిల్లులు అన్నందుకు అర్ధరాత్రి తీవ్రవాదుల్ల సర్పంచ్లను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాకనే సీఎం రాకముందే గ్రామాల్లో ఎక్కడికక్కడ గిరిజన, దళిత, బిసి సంఘాల నాయకులను, విద్యార్థి నాయకులను, మాజీ ప్రజాప్రతినిధులను అక్రమ అరెస్టులు చేయడం పిరికిపంద చర్యగా భావిస్తున్నామని అన్నారు. ప్రజా పాలనలో ప్రజల మన్ననలు పొందాలే తప్ప నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరని ఇలాంటి పిరికిపంద చర్యలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఉవ్వెత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జాటోత్ బాలు నాయక్, బంధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గణపురం నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి**

మంగళవారం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కుర్రి స్వామినాదన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 5 ఐదు డిమాండ్లను వారి ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలని. ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలని అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల కమిటీ సభ్యులు ఇంజపెల్లి విక్రం వడ్డేపల్లి శ్రీనివాస్ , కుమారస్వామిలు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా

# ముందస్తు అరెస్టులు దేనికి సంకేతం

**ఉద్యమాలు చేసిన మాకు ఈ అరెస్టులు ఏమి కొత్త కాదు**

**సంగెం బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్**

**సొసైటీ చైర్మన్,మాజీ సర్పంచుల అరెస్టు అప్రజాస్వామికం**

సంగెం, నవంబర్ 19 మేజర్ న్యూస్: హన్మకొండ కు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నాడని మాజీ సర్పంచులకు రావలసిన బిల్లుల గురించి ఎక్కడ ఆందోళన చేస్తారోనని సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, సంగెం మండలం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, మండల మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు ఇజ్జగిరి స్వప్న అశోక్ ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 సెప్టెంబర్ 9న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొలిసారి వరంగల్ నగరానికి వచ్చి కాళోజీ కళాక్షేత్రం భవన నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని, బీఆర్ఎస్ పాలనలో నిర్మితమైన కాళోజి కళాక్షేత్రానికి కాంగ్రెస్ సర్కార్ రంగులు వేసి రిబ్బన్ కట్ చేయడం సిగ్గుచేటని, ఎన్నికల ముందట వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట గొప్పలు చెప్పి ఇప్పుడు రైతుబంధు, రుణమాఫీ, కౌలు రైతుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ప్రజా




పాలన అని చెప్పి అరెస్టులు చేయడం జరుగుతుందని, ఎన్నికల అప్పుడు ఆరు గ్యారెంటీలు అని అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేదాకా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు







హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య, హనమకొండ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ కుడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క,సిఎస్, కలెక్టర్లు పి. ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదాదేవి, పోలీస్ అధికారులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.














## ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం

**తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత**

**మంత్రి ధనసరి సీతక్క**

ములుగు సూర్యప్రతినిధి నవంబర్ 18 (మేజర్ న్యూస్): ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండల అనుసంధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలంలో రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జాకరం నుండి ఇంచేర్వుపల్లి బీటీ రోడ్డు,80 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుండి లక్ష్మారెడ్డిపల్లె బీటీ రోడ్డు, 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి ఏసునగర్ బీటీ రోడ్డు,ఒక కోటి యిరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి దేవనగర్ వయ యపలగడ్డ బీటీ రోడ్డు లను మంత్రి అనసూయ సీతక్క , జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 12 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం లింకు రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేసే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్లకు



ఇరువైపులా చెట్లను నాటాలని, చెట్ల తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు. మల్లంపల్లిలోని ఉమర్ ఖాన్ కు చెందిన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లనుఅమలు చేస్తున్నామని, రానున్న రోజులలో మిగిలిపోయిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సన్న వడ్లు పండిం చిన రైతులకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నదని, రైతు పండించిన ప్రతి గింజలు కొనడమే కాకుండా రైతు భరోసా అమలు చేస్తామని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ యస్ఇ అజయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యు ప్లాంటేషన్ మొక్కలను మంత్రి సీతక్క, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బానోత్ రవి చంద్ర, కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలిసి నాటి నీరు పోశారు. ఈ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, ములుగు ఎంపిడిఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి



హనుమకొండ సూర్య ప్రతినిధి , నవంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడి కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి గారికి పుష్పాగుచ్చాలను అందజేశారు.

# మహిళా శక్తి మేళాను సందర్శించిన మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ





వరంగల్ ప్రతినిధి నవంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏడాది ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా హన్మకొండలోని ఆరట్స్ కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి మేళాను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు





సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ స్టాళ్లలో ఏర్పాటు చేసిన వస్తువులను పరిశీలించి, నిర్వాహకులతో ఆయా ఉత్పత్తులకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకుల కోరిక మేరకు చేతికి మెహందీ పెట్టించుకున్నారు. పలు ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలు

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క**

**ములుగు జిల్లా కేంద్రంలోని లైబ్రరీని త్వరలోనే మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం**

**ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 18 (మేజర్ న్యూస్): జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని, ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క , బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి హాజరై గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించి, నూతన టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని, బ్యాంకులను జాతీయ చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని వారు చేసిన సేవలను మంత్రి సీతక్క కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యాలయంతో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని బడి ద్వారా మన బతుకులు కుటుంబాల భవిష్యత్తు , దేశ భవిష్యత్తు కూడా బడిలోనే నిర్మితం అవుతుందని అదేవిధంగా గ్రంధాల యాల ద్వారా జ్ఞానం లభిస్తుందని తెలిపారు. గ్రామాలలో ఉండే గ్రంథా లయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు జ్ఞానవంతులు అవుతారని వారితోపాటు యువతకు ఉపాధి ఉద్యోగాలలో రాణించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే కేవలం 10 నెలల కాలంలో 54,000 మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఈ గ్రంథాలలో చదివినటువంటి యువత కూడా తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రంథాలయం యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పుస్తకాలు గాని ఇక్కడ వాతావరణం మరిత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ లైబ్రరీగా రూపొం దించడంలోనే భాగంగా ఈరోజు ఆ టాయిలెట్స్ నిర్మాణం అదేవిధంగా ఈ గ్రంథాలయ స్థలాన్ని కూడా సర్వే చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించడం చుట్టూ చెట్లు కూడా నాటాలని అధికారులకు సూచించారు. ములుగు టౌన్ కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, త్వరలోనే ప్రస్తుతం బస్ స్టేషన్ ఆవరణలోనే మోడల్ బస్టాండ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని గత వర్షాకాలం వల్ల పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి




చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని స్థానిక యువత నిరుద్యోగులు ఎంతగానో ఉపయోగించుకుంటున్నారని గత కొద్దిరోజుల క్రితం గ్రంథాలయ పర్యవేక్షణకు వచ్చిన సమయంలో అనేకమంది యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే వారికి మధ్యాహ్నం భోజనం అందించడం చాలా సంతోషకరమైన విషయం అని పోటీ పరీక్షల్లో ఇక్కడ చదువుకున్న వారు ఉద్యోగాలు సాధించడం మరి ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా త్వరలోనే తీర్చిదిద్దడం జరుగుతుందని పాఠకులకు కావలసిన నూతన పుస్తకాలు ఉపాధి విద్య ఉద్యోగాలకు అవసరమయ్యే వనరులను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారిదేవరాజ్, డిడబ్ల్యూఓ శిరీష, తదితరులు పాల్గొన్నారు

# రైతుల ఖాతాలో అసలుతో బోనస్ డబ్బులు పడ్డాయి



## జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి ఆదేశాల మేరకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామంలో పంట సాగు చేసిన రైతులతో మంగళవారం ముఖాముఖి మాట్లాడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం 2024-25 సంవత్సరం వరి సన్నారకాలు సాగు చేసి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రతి క్వింటాకు రూ.500 లు బోనస్ ప్రకటించడం జరిగింది. అందులో బాగంగా గ్రామ కొనుగోలు కేంద్రం సందర్శించి రైతులతో మాట్లాడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి జిల్లాలో వరి పంట సాగు,దిగుబడి,ఇప్పటి వరకు జరిగిన వడ్ల కొనుగోలు వివరాలను రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి చెప్పడం జరిగిందన్నారు. అనంతరం ఇద్దరు రైతులు మంత్రికి తమకు లభించిన మద్దతుధర,బోనస్ డబ్బుల గురించి వివరించి ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కావున రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర,బోనస్ పొందాలని తెలియజేశారు.ఈసందర్భంగా గ్రామ రైతులు తాళ్లపల్లి యాదగిరికి సంబంధించిన 36 క్వింటాల సన్నరకం ధాన్యానికి



మద్దతు ధర 83,520,బోనస్ డబ్బులు 18 వేలు కలిపి మొత్తం రూ.101520 లు,అదేవిధంగా రెక్కల సంపత్ రెడ్డికి సంబంధించిన 111 క్వింటాళ్ల వరి ధాన్యానికి రూ. 2,57,520 లు,బోనస్ రూ.55,500 లు మొత్తం రూ.3,13,020 లు లభించాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి చంద్రన్ కుమార్,గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి ప్రతిభ,రైతులు పాల్గోన్నారు.

# ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి

శాయంపేట, నవంబర్ 19,( సూర్య న్యూస్) : ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు.శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించారు ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నప్పటికీ ప్రభుత్వ మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల దాటవేస్తుందని, రైతు రుణ మాఫీ, రైతుబంధు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గడుపుతుందని, హామీలే కాదు ఆచరణ లో నెరవేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలుపుకోవాలని కోరారు. హామీల అమలులో కాలయాపన చేయొద్దని ప్రభుత్వ హామీల అమలు పై సిపిఎం ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సిపిఎం శాఖ కార్యదర్శిగా చిలకల కొమరయ్య భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) శాయంపేట (ప్రగతి సింగారం) శాఖ కార్యదర్శిగా మాజీ సర్పంచ్ చిలకల కొమరయ్యను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి తెలిపారు. గత 40 ఏళ్ల నుంచి సిపిఎం పార్టీలో పనిచేస్తూ ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి, పార్టీలో నీతి నిజాయితీకి కట్టుబడుతూ, పార్టీ సిద్ధాంతానికి లోబడి పని చేస్తున్న కొమురయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు. కమిటీ సభ్యులుగా మాదాసు తిరుపతి, బల్ల రవి, కొమురయ్య, ఎల్లయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజయ్య, సమ్మయ్య, వెంకటయ్య, మల్లయ్య ,లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలపై మండలంలో కళాజాతర

వెంకటాపూర్(రామప్ప) నవంబర్19మేజర్ న్యూస్ సూర్య :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల గూర్చి ప్రజల్లో



చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం మంగళవారం వెంకటాపూర్ మండలం నల్లగుంట, లక్ష్మీదేవి పేట, కేశవపూర్ గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాజాత నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, బోడ కిషన్, తిరుపతి,గోల్కొండ నరేష్, శ్రీలత,శోభ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శిగా నమ్మిండ్ల స్వామి




చెన్నారావుపేట నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట నెక్కొండ, పర్వతగిరి, మండలాల ఏరియా మహాసభ ఈనెల 17న చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగింది.ఈ మహాసభలో నూతన ఏరియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మూడు మండలాల నూతన కమిటీ కార్యదర్శిగా మండలం లోని లింగాపురం గ్రామానికి చెందిన నమిండ్ల స్వామిని ఏకగ్రీవంగా 11 మందితో ఏర్పడిన కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా పరికి మధుకర్, మొగులోజు శారద, పెరుమాండ్ల అమరేందర్ రెడ్డి, ఏనుగుతుల నరేష్, మొగిలి జనార్ధన్ రెడ్డి, మాదాసి యాకూబ్, జిల్ల రమేష్, బొడ్డు రవి , లింగాల మల్లయ్యలను ఎన్నుకున్నట్లు సిపిఎం వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శి రంగయ్య మహాసభలో కమిటీని ప్రకటించారు.

# పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించిన డి.ఎస్.పి నాయకులు



భూపాలపల్లి రూరల్ నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: పేద, మధ్య తరగతి వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని భూపాలపల్లి మండల రెవెన్యూ అధికారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డి.ఎస్.పి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90% పైన పేద, మధ్యతరగతి వర్గాలైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,ఈబీసీ ప్రజలు ఉన్నారని, దాదాపు ఒక కోటి కుటుంబాలు నేడు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్యా ,వైద్యం, ఉపాధి భూమి ,ఇల్లు ఈ 5 సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో శాంతి సామరస్యాలతో జీవిస్తారని అన్నారు.ఈ 5 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నగంటి రత్నాకర్, దాసారపు రఘుపతి ,గుండ్ల రంజిత్, ఎర్రం రాజకుమార్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ చిన్నాన నన్నెబోయిన చిన్న బిక్షపతి (55) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మంగళవారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించారు. తొలుత బిక్షపతి మృత దేహం పై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, రాధారపు ప్రతాప్ రెడ్డి, తోట రాము, మెంతుల రమేష్, ననుమాస కర్ణాకర్, మాచర్ల ఎల్లగౌడ్, కేతిడి కృష్ణారెడ్డి, సూత్రపు సుధాకర్, లక్క రాజు, తదితరులు ఉన్నారు.

# చదివిన బడి అభివృద్ధికి ఎన్ఆర్ఐ యాదగిరి ఔదార్యం

### ఉప్పరపల్లి ప్రభుత్వ బడిలో చదివి అమెరికాలో ఉన్నత హోదాలో ఉన్న యాదగిరిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ




చెన్నారావుపేట నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అమెరికాలోని ఫైజర్ కంపెనీలో గత 24 సంవత్సరాలుగా ఉన్నత ఉద్యోగంలో స్థిరపడిన అందె యాదగిరి ప్రతి సంవత్సరం 10 వేల రూపాయలను క్రీడోత్సవాలు, ఇతర మౌళిక అవసరాలకు ఇస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయు లు సమాజం కలిసి పనిచేయాలన్నారు. పాఠశాల పురోభివృద్ధిలో దాతల సహకారం అవసరమని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు గతంలో 20వేల రూపాయల విరాళాలను అందె యాదగిరి అందించ్చారని నేడు ప్రతి సంవత్సరం రూ. 10 వేలు ఇస్తానని ప్రకటించడం ఆయన దాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా దాత యాదగిరి, ఆయన తండ్రి అందె లక్ష్మయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి గతంలో కూడా పలువురు దాతలు వేలాది రూపాయల విరాళం ఇచ్చారని వారి ఆశయాలకు తగినట్లుగా ఉప్పరపల్లి విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడానికి ఉపాధ్యాయులంతా కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ బడిలో చదివి అమెరికాలో ఉత్యుత్తమ కంపెనీలో ఉన్నత హోదాలో ఉన్న అందె యాదగిరిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు జయ కోరారు.రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్, అబ్దుల్ కలాం ఫౌండేషన్ తదితర సేవా సంస్థలు పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ కృతజ్ఞతలు తెలిపారు. దాత అందె యాదగిరి మాట్లాడుతూ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, ప్రస్తుతం 24 సంవత్సరాలుగా అమెరికాలోని ఫైజర్ కంపెనీలో పనిచేస్తున్నానని ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని చదువుకున్న పాఠశాలలోని విద్యార్థుల కొరకు తనవంతుగా చిరు సహకారం అందిస్తున్నానని తెలిపారు.పాఠశాలకు తగిన మౌలిక వసతులను సమకూరుస్తామన్నారు. ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఉప్పరపల్లి గ్రామం నుండి 8 మంది ఎంపిక కావడం స్ఫూర్తిదాయకమన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కన్న ఊరుకు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. తను కడు పేదరికం నుండి ఏ విధంగా ఎదిగింది విద్యార్థులకు వివరించారు.బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షనీయమని మండలంలోని ఉత్తమ పాఠశాలగా అన్ని రంగాలలో విద్యార్థులను అత్యుత్తములుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు పిన్నింటి బాలాజీ రావు, చింతకింది ఇందిర, ఇతర సభ్యుల సహకారంతో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాలిటెక్నిక్ మెటీరియల్ సమకూర్చామని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కూడా అందజేశామని తెలిపారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కొరకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్,కె. సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్. మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా విజయోత్సవ సభకు తరలిన మహిళలు




చెన్నారావుపేట నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు ఇందిరా మహిళా శక్తి సంబరాల సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మంగళవారం హనుమకొండలోని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాల నుండి మహిళలు 6 ఆర్టీసీ బస్సులలో బయలుదేరి వెళ్లారు. జిల్లా పశువైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఏపిఎం ముక్కెర ఈశ్వర్, హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి, కానిస్టేబుళ్లు క్రాంతి కుమార్, యాకయ్య, సీసీలు, సిఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## 25 లోగా బిజెపి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

చిట్యాల, నవంబర్ 19 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని ఆ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ నంద కుమార్ తెలిపారు. మంగళ వారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల రిటర్న్ అధికారి నంద కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ సభ్యత టార్గెట్ ను త్వరగా పూర్తి చేసి బూత్ కమిటీలను వేయాలని ప్రతి బూత్ కు 100 సభ్యత్వాలు కచ్చితంగా చేయాలని సూచించారు. క్రియా శీల సభ్యత్వం ఈ నెల 25 లోపు నమోదు పూర్తి చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం పని చేసే విధానాన్ని చూసి దేశంలో ని యువత అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో పల్లె పల్లెలో సభ్యత్వ నమోదు ఆశాజనకంగా ఉన్నదని, సభ్యత్వ నమోదు తీసుకొనే వారు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వ నమోదు పొంది దేశం ధర్మం కోసం పని చేసే పార్టీకి మద్దతు నిలవాలని ఆయన అన్నారు. క్రియాశీల సభ్యత్వం చేసిన వారికి రాష్ట్ర జిల్లా మండల కమిటీలో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు రాయరాకుల మొగిలి, గాలిబ్, మైదం శ్రీకాంత్, వల్లాల ప్రవీణ్, చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్




చెన్నారావుపేట నవంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన మంగళవారం వరంగల్ జిల్లాలో ఉండడంతో గిరిజన నాయకులు బోడ మురళి నాయక్, మూడు రమేష్ లను చెన్నారావుపేట పోలీసులు తెల్లవారుజామున ముందస్తు అరెస్టును చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన గిరిజనులను బేషరతుగా విడుదల చేయాలని ఫార్మా కంపెనీల తో కుమ్మక్కై కోట్ల రూపాయలు దండుకోవడం కోసం అమాయక లంబాడి గిరిజనుల భూములను గుంజుకోవడం రాజ్యాంగ వ్యతిరేకం అని తక్షణమే ఆలోచన విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అందుకే రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకోవడానికి లంబాడి హక్కుల పోరాట సమితి ప్రకటించడంతో పోలీసులతో ముందస్తు అరెస్టు చేయించా రన్నారు. అరెస్టులతో భయపడేది ఏమీ లేదని ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని బోడ మురళి నాయక్, మూడు రమేష్ లు అన్నారు.

# ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



## వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

ఖానాపురం నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : అశోకనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగనేత మాజి మహిళా తొలి ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు మైనార్టీల కొరకు భారతదేశ అభివృద్ధి కొరకు పంచవర్ష ప్రణాళికలు అమలు చేసిన మహిళా నేత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ గ్రామ ఉపాధ్యక్షులు బండి సంజీవ మాచే వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్ రావు యూత్ అధ్యక్షులు కుస మునీందర్ దొడ్డ మురళి చేరుప సమ్మక్క బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య బొంపల్లి అనిల్ ఇరుకు ప్రభాకర్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ కర్ల రాజేందర్ బండారి ప్రవీణ్ ఇరుపా వీరస్వామి ఇరప లక్ష్మణ్ వేంపల్లి సాయి కోయగూర లక్ష్మణ్ రెడ్డి కాదురా సమ్మయ్య వట్టం సతీష్ వజ్ర శ్రావణ్ హరీష్ బండోస్ అశోక్ జక్కుల భాను ఈసం నరసయ్య మహమ్మద్ సమద్ మహమ్మద్ రహీం పెళ్లి రాజు ఆలకుంట రాజు వాడపల్లి రాజు బానోతు విజయ్ జాడి కిరణ్ బుడిగ రాజు వాసం ప్రవీణ్ పార్టీ కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లా రెండవ మహాసభలు విజయవంతం చేయాలి

హసన్పర్తి, నవంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి ఎస్.పి.ఆర్ ఫంక్షన్ లో మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశము సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య నాయకులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి, గాద ప్రభాకర్ రెడ్డి జిల్లా సెక్టర్ మెంబర్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి పార్టీ 2014లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఊసే లేదు అన్నారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తానని ఇప్పటివరకు జాడే లేదని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆస్తులన్నిటిని ప్రైవేటుగా చూస్తున్నారని, శ్రీరాముడు పేరు చెప్పి మతోమాదాన్ని రెచ్చగొడుతున్నారని ఆయన అన్నారు. జిల్లా సెక్రెటరీ నెంబరు గాధ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోనికి రాకముందు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదన్నారు. వితంతువులకు నాలుగేళ్ల పెన్షన్ ఇస్తానని,గృహ మహిళలకు 2500 ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు.గ్రామాల్లో ఉన్న కూలీకి 12 వేల రూపాయలు ఇస్తానని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు సగమే చేశారని మిగతాది కూడా చేయాలని సిపిఎం పార్టీ గా డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ..డిసెంబర్ 14, 15 న జరిగే జిల్లా మాసభలను విజయవంతం



చేయాలని ఆయన కోరారు . ఇల్లు లేని నిరుపేదలకు ఎక్కడ భూ పోరాటం చేస్తున్నారో అక్కడే సర్వే చేసి అరులైన వారికి ఇల్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మందు సుచందర్, గబ్బర్ సతీష్, జూకంటి పద్మ, వేలు సుమన్, వేలు రజిత, పిండాల రవి, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు .



## సర్వేను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి

### స్టేషన్ ఘనపూర్ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్,నవంబర్19, మేజర్ న్యూస్(సూర్య):ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలని ఆర్డీవో డిఎస్ వెంకన్న అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఆర్డీవో వెంకన్న,ఎంపీడీవో విజయశ్రీలు ఇంటిటి సర్వేను మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శించి వారి కుటుంబ విషయాలు క్షున్నంగా అడిగి తెలుసుకుని తప్పులు లేకుండా కోడ్ ప్రకారం ఫారంలోని గడులను నింపాలని చెప్పారు. సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రజలు తమ ఇంటికి సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు,సర్వే సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య): మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శిరీష్ రెడ్డి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరీబ్ హటావో నినాదంతో ఇందిరాగాంధీ దేశంలోని పేదలకు ఎనలేని సేవ చేశారని పేర్కొన్నారు.బ్యాంకులను జాతీయకరణ చేసిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. ఆమె సేవలు మరువరానివని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, జిల్లా నాయకులు భూక్య స్వామి నాయక్,తెల్లాకుల రామకృష్ణ, కొలిపాక సతీష్,గాదె నాగరాజు,మండల కాంగ్రెస్ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నేతల పరామర్శ



చిట్యాల, నవంబర్ 19 మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామంలో మృతి చెందిన ఉమ్మగాని రాజేశ్వరి, ఏలేటి రామయ్య పల్లి గ్రామంలో గొర్రె మల్లయ్య, కొత్తూరి రాంరెడ్డి కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ లు పరామర్శించి వారిని ఓదార్చారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి, మండల నాయకులు పిట్ట సురేష్, పాండ్రాల వీరస్వామి, ఏలేటి రాజు, నరిగే, అశోక్, ఏలేటి వెంకన్న, మర్రి నరేష్ తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకి న్యాయం చేయాలి



చిట్యాల, నవంబర్ 19 మేజర్ న్యూస్: పేద మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ మంగళ వారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ భాస్కర్ల రాజు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు పర్లపల్లి కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా రిలే, అమర నిరాహార దీక్షలో నిరసనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్, నెరేళ్ల రమేష్, రత్న రమేష్, మట్టేవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా విజయోత్సవ సభ దృశ్యమాలిక
























### ప్రజాపాలన విజయోత్సవ సభకు డోర్నకల్ మండలం నుంచి వేలాదిగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



డోర్నకల్ నవంబర్ 19: మేజర్ న్యూస్ (సూర్య)ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కానున్న శుభసందర్భంలో నవంబర్ 19 న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో తలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు డోర్నకల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిగా తరలి వెళ్లారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల.శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతున్నదని అన్నారు.మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం,బడుగు,బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం సహాయం రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు,రూ. 2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటాం

### - పదో తరగతి మిత్రునికి ఆర్థిక సాయం



మరిపెడ,నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆరోగ్యపరంగా,ఆర్థికంగా చితికిపోయిన చిన్ననాటి స్నేహితుడిని చూసి చలించిపోయిన చిన్ననాటి మిత్రులు వెన్నుదన్నుగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన పూల్లూరు దేవయ్య గత కొన్ని సంవత్సరాలుగా షుగర్,బీపీ సమస్యతో బాధపడుతున్నాడు.ఇటీవల దానికి తోడు కిడ్నీ సమస్యలతో తోడు కావడంతో వారానికి ఐదుసార్లు డయాలసిస్ చేస్తే తప్ప మనుగడా కొనసాగించాలేని పరిస్థితి.నిరుపేద అయిన దేవయ్య కుటుంబ పోషణ చేస్తూ మెరుగైన వైద్యం చేయించుకోలేని పరిస్థితులలో ఖమ్మంలోని ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ చేయించుకుంటూ వైద్యం పొందుతున్నాడు.ఈ క్రమంలో దేవయ్య ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని చలించి పోయిన ఆయన చిన్ననాటి స్నేహితులు మరిపెడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1987-88 పదవ తరగతి మిత్రులు స్పందించి అందరూ కలిసి 30 వేల రూపాయల నగదును మంగళవారం దేవయ్య ఇంటికి వెళ్లి అందజేశారు.అండగా ఉంటామని అధైర్య పడద్దని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడు కష్టాలలో ఉంటే చూసి తట్టుకోలేకపోయామని తమకు తోచిన విధంగా సహాయం చేస్తున్నామని స్నేహాన్ని మించినది ఏదీ లేదని జీవితాంతం తోడు ఉండేది స్నేహితులు మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కార్లపాటి మధు,గోంద్రాల అంబరీష,వేరమారెడ్డి కరుణాకర్ రెడ్డి,నాతి కృష్ణ,అనంతగిరి శ్రీను,ఉరుకొండ శ్రీనివాస్,మహమ్మద్ బషీద్ ఖాన్,మచ్చ శ్రీనివాస్,శీలమంతుల కోటేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు**

**గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన కాంతిరేఖ**

**20 సూత్రాలతో కూడిన పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చేరువయ్యారు**

**పేదరిక నిర్మూలనకు కృషి చేసిన గొప్ప మహిళా ప్రధానమంత్రి**

**దేశం కోసం ప్రాణాలర్పించిన ఏకైక వ్యక్తి ఇందిరా గాంధీ**

**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం యనలేని సేవలు చేశారు**

**ఇల్లందు,భద్రాచలం ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు**

బయ్యారం నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలో భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య కొత్తగూడెం ఎమ్మెల్యేలు తొలుత ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం అట్టడుగు స్థాయిలో ఉన్న గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన కాంతిరేఖ ఇందిరా గాంధీ అని 20 సూత్రాలతో కూడిన పథకాలను ప్రజల్లో నింపి బడుగు బలహీన వర్గాలకు చేరువయ్యారని అశేషమైన కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సూర్య, చంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ సేవలు మర్చిపోలేమన్నారు.. ప్రధానంగా ఇందిరాగాంధీ గరీబ్ హఠావో అనే పథకంతో ప్రజల్లో మరింత దగ్గరయ్యారని ప్రజలకు కష్టం వస్తే తమకే కష్టం వచ్చిందనేలా ప్రతి పథకాన్ని ప్రజలకు అందించి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన గొప్ప మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీని వారు కొనియాడారు..

**దేశం కోసం తమ ప్రాణాలను తునప్రాయంగా వదిలేసిన గొప్ప కుటుంబం భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు**

భారతదేశం కోసం ప్రాణాలర్పించిన ఏకైక కుటుంబం ఇందిరా గాంధీ కుటుంబం దేశ స్వతంత్రం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేసి తమ ప్రాణులను తృణప్రాయంగా వదిలేసిన గొప్ప మహనీయుల కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని వారు కొనియాడారు. దేశంలో పేదవాడు ఉండకూడదని గరీబ్ హఠావో అనే నినాదంతో దేశం మొత్తంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి పేదలకు అందించిన గొప్ప మానవతావాది ఇందిరా గాంధీ అని వారన్నారు. అలాంటి మహనీయమైన చరిత్ర గలిగిన ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణమని వారు తెలియజేశారు..

**ఇల్లందు, భద్రాచలం శాసనసభ్యులును ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**



రాష్ట్ర ప్రభుత్వం హనుమకొండలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ శక్తి కార్యక్రమానికి బయలుదేరిన ఇల్లందు,భద్రాచలం ఎమ్మెల్యేలను బయ్యారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం. స్థానిక ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య భద్రాచలం శాశనసభ్యులు తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల టీఎస్ యూటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా లింగా నాయక్,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్**

మరిపెడ,నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల టీఎస్ యూటీఫ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారిమంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యమస్ఫూర్తికి,పోరాట పటిమకు ప్రభావితమై వివిధ సంఘాల నుండి ఉపాధ్యాయులు యుటిఎఫ్ లో చేరారని అన్నారు.మండల కమిటీ అధ్యక్షులుగా గుగులోత్ లింగానాయక్,ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా నెహ్రూ,కళ్యాణి,కోశాధికారి యాకయ్య, కార్యదర్శులుగా మారెడ్డి,దేవులా, మురళీకృష్ణ,ఐలయ్య, ఉప్పలమ్మ, చంద్రశేఖర్ లు,ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్యాం బాబు,అకాడమిక్ కమిటీ కన్వీనర్ లాల్ చంద్,నిర్మల గురుకులాల కమిటీ కన్వీనర్ సుభాషిని,భారతి కేజీబీవీ కన్వీనర్ జ్యోతి,మోడల్ స్కూల్ కన్వీనర్ నాగార్జున కల్చరల్ కన్వీనర్ నరేష్,జిల్లా కన్వీనర్లు నందిగామ.జనార్ధనచారి, గోవర్ధన్,మంగు ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ రామకృష్ణ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు లింగా నాయక్ మాట్లాడుతూ




ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ మాత్రమేనని అన్నారు సామాజిక స్పృహతో సమాజంలో ఎన్నో సమస్యలపై పోరాడుతున్న సంఘం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై నాతోపాటు వివిధ సంఘాల్లో పనిచేస్తున్న వారు టీఎస్ యుటిఎఫ్ లో చేరడం ఆనందదాయకమని,సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు ఏకగ్రీవ ఎన్నిక కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# అభివృద్ధి చేసి అడిగితే అక్రమ అరెస్ట్‌లా





### ఉగ్రవాదుల లాగా గ్రామ మాజీ ప్రథమ పౌరుల అరెస్ట్ ను ఖండిస్తున్నాం
### అక్రమ అరెస్టులతో మాజీ సర్పంచ్ల ఉద్యమాన్ని ఆపలేరు
### చేసిన పనుల బిల్లులు చెల్లించేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదు
### నడికుడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సాంబశివరెడ్డి, నడి కూడ గ్రామ సర్పంచ్ రవీందర్ రావు

పరకాల రూరల్ నవంబర్ 19 మేజర్ న్యూస్: గ్రామాలలో ప్రథమ పౌరులుగా ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి అప్పో సప్పో చేసి అభివృద్ధి చేస్తే పదవీకాలం ముగిసి 11 నెలలు కావస్తున్న చేసిన అభివృద్ధి పనుల నిధులు ఇవ్వండి సార్ అని ప్రభుత్వాన్ని వేడుకున్న ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లుగా కూడా చలనం లేదు అని చేసిన పనులు బిల్లులే చెల్లించాలని నిరసన వ్యక్తం చేయాలనుకుంటే ముందస్తుగా పోలీసులతో అక్రమా అరెస్టులు చేయిస్తూ ఉగ్రవాదుల్లాగా పోలీసులు పోలీస్ స్టేషన్ తరలించడం జరుగుతుందని . ఇదెక్కడి రాజరిక పాలన బ్రిటిష్ పాలన లాగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని నడి కూడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ఓరుగల్లు కు వస్తున్న నేపథ్యంలో గ్రామ మాజీ ప్రథమ పౌరుల బాధలు నిరసన రూపంలో వ్యక్తం చేసేందుకు వెళుతున్న క్రమంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం జరిగిందని చేసిన అభివృద్ధి పనుల నిధులు అడిగితే అక్రమ అరెస్టులు చేస్తారా ఇదెక్కడి న్యాయం అంటూ ప్రభుత్వంపై మాజీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి భార్యా పిల్లల మీది బంగారం మమ్మీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టుల రూపంలో బహుమతులు అందజేస్తున్నదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం జరుగుతుందని మళ్లీ గెలిచే ప్రథమ పౌరులకు కూడా ఇదే గతి పడుతుందని చేసినా పనుల నిధులు అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పు లాగా కనిపిస్తున్నదని అన్నారు. ఈ అక్రమ అరెస్టును సర్పంచ్ అందరం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . పరకాల నడి కూడ మండలాల్లోని పలు గ్రామాల మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం జరిగింది..

# విజయోత్సవ సభకు తరలి వెళ్లిన నాగారం కాంగ్రెస్ శ్రేణులు



### జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన కట్కూరి

పరకాల రూరల్ నవంబర్ 19 మేజర్ న్యూస్: ఓరుగల్లు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సభకు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశించగా వారి ఆదేశాల మేరకు పరకాల మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దంపతులు దేవేందర్ రెడ్డి స్రవంతి రెడ్డిల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు పెద్ద సంఖ్యలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది. జెండా ఊపి వాహనాలను కట్కూరి దంపతులు ప్రారంభించారు.

### వ్యాపార నూతన పోకడలకు డ్రైవిక్స్ మొబైల్ యాప్
### లాజిస్టిక్స్ వ్యాపారం కోసం మెరుగైన డ్రైవిక్స్ ఆప్
### ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయంపు నాగేశ్వరరావు




వరంగల్ ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)మెరుగైన లాజిస్టిక్ వాణిజ్య వ్యాపారం కోసం డ్రైవిక్స్ ఆప్ ఎంతో అనువైనదని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయంపు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఓ సిటీ డీసీఎం అడ్డా వద్ద రవాణా అవసరాలకు తగిన విధంగ రూపొందించబడిన డ్రైవిక్స్ మొబైల్ యాప్ ను ఉమ్మడి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ యాప్‌ను ఉపయోగించుకోవడం ద్వారా మీ లాజిస్టిక్స్ వ్యాపారం కొత్త మలుపు తీసుకుంటుందని, వాహన యజమానులు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలకు ఇది ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని పేర్కొన్నారు. అందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని మెరుగైన వ్యాపారం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రారంభోత్సవంలో డ్రైవిక్స్ యాప్ వ్యవస్థాపకులు ధర్మేంద్ర వీరమచినేని, పిచ్చయ్య చౌదరి గోగినేని , మరియు పలువురు డీసీఎం యజమానులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ జండా ఎగర వెయ్యాలి
### - ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి
### - మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



మరిపెడ మండల కేంద్రంలో స్థానిక సిపిఐ పార్టీ ఆఫీస్ ఆవరణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరిపెడ మండలంలో వివిధ గ్రామాల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న ప్రజా ఉద్యమాలు చేస్తున్న నిరంతరం ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్న రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని ఎంపీటీసీలుగా, సర్పంచులుగా, కౌన్సిలర్లుగా కమ్యూనిస్టు నాయకులను ఆదరించాలని ప్రజాప్రతినిధులుగా ఉండటం వల్ల పేద బడుగు బలహీన అణగారిన వర్గాల అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసే అవకాశం లభిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సంవత్సరకాలం పూర్తి కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు ఆరు గ్యారంటీ అమలు చేయలేదు ఖరీఫ్ రైతు భరోసా నిధులను రైతులకు కౌలు రైతులకు రెండు పంటల రైతు భరోసా నిధులను వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలి క్షేత్రస్థాయిలో హామీలు అమలు జరిగిన తర్వాతనే కాంగ్రెస్ విజయోత్సవం జరుపుకోవాలి హామీల అమలు వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ విజయోత్సవ జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,వీరేందర్,మల్లపాక యాకన్న తదితరులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మరిపెడ,నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కు రాబోవు 3 సం.లకు నూతన కమిటీనిమంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరిపెడ పట్టణంలో ని మున్సిపల్ పార్క్ లో జరిగిన సర్వసభ్య సమావేశం లో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా జాటోతు నరేష్ నాయక్ , ఉపాధ్యక్షులు బానోతు రవి,ప్రధాన కార్యదర్శి బోడపట్ల లింగన్న, కోశాధికారి రేఖ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్,సీనియర్స్ రహిమోద్దీన్,నర్సయ్య, ఎన్నికల కమిటీ సభ్యులు దశరథ,శ్రీకాంత్,మండల సభ్యులు అభి,రమేష్, అర్జున్,మధు,ఉమేష్ , సునీల్,మహేష్ పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న



నెల్లికుదురునవంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య)మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న అన్నారు.మంగళవారం మండలంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంశ్రీరామగిరిసోసైటి పరిధిలోని రాజులకోత్తపెల్లిపిఎసిఎస్,చిన్న ముప్పారంపిఎసిఎస్ ప్యాడి సెంటర్లను గుండా వెంకన్న ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూరైతులుకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను కాకుండా దళారులను నమ్మవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలోడైరెక్టర్ ఆరుట్ల రాజిరెడ్డి,ఏఈఓ ముజాహిద్దీన్,సీఈఓ కత్తుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు: జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 19, మేజర్ న్యూస్(సూర్య):అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం- 2024 పురస్కరించుకొని దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు తేదీ.23-11-2024 న జిల్లాలో దివ్యాంగులకు ఈ నెల 23న ఎన్.టి.ఆర్ స్టేడియం మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు జరుగునని, జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం వయస్సు వారు 10-17 సంవత్సరాలు మరియు సీనియర్ విభాగంలో 18-54 సంవత్సరాలు వారికి షాట్పుట్, చెస్, క్యారమ్ పోటీలు బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము. కావున ఈ పోటీలలో స్పెషల్ స్కూల్ పిల్లలు, దివ్యాంగులు పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను దిగ్విజయం చేయవలసినదిగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరముల కొరకు 9133415312 సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి



### ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

### సిబ్బందిని నియమించి పని భారం తగ్గించాలి

### ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారణికి పలు సంఘాలు మద్ధతు తెలుపాలి

### వరంగల్ సిఐటియూ జిల్లా కమిటీ

వరంగల్ ప్రతినిధి నవంబర్19 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి,తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని వరంగల్ బస్ స్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం సాగర్ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి,జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేసి సంఘం ఎన్నికలు జరపాలని అన్నారు. సామాజిక భద్రత పథకాలకై పిఎఫ్ ఎస్ఆర్ బి ఎస్ బి టి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్ లను నియమించాలని కోరారు.అర్టీసి సమస్యలు పరిష్కారించని యెడల అన్ని రంగాల కార్మికులు పెద్ద ఆర్టీసి కార్మికులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేయడానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు విధించి కార్మికులను నానా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు డిపో మేనేజర్ నుండి పై అధికారుల వరకు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు.పనిగంటలు పెంచుతూ డబల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే గాక మహిళా కార్మికులకు అర్ధరాత్రి వరకు డ్యూటీలు వేస్తున్నారని అన్నారు.అలా చేయనిపక్షంలో వారికి సెలవు ఇవ్వమని పై అధికారులు పట్ల ఆవేదన చెందుతున్నారు.సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరైంది కాదని ఆర్టీసీ యాజమాన్యం వేధింపులను మానుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు అన్నారు.పైగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది అన్నారు. రవాణా శాఖ మంత్రి కార్మికులకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని,ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని కోరారు.సిబ్బందిని పెంచి పని భారం తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గున్నాల ప్రభాకర్, ఓదెలు,ఉపేందర్ మీర్ షాజియా, అప్పాజీ,వాణి,ఎండి ఇస్మాయిల్, మేకల సరిత రాఘవరెడ్డి జుబేదా సూరయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 19, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా, మంగళవారం హైస్కూల్ స్థాయి విద్యార్థినిలకు,"ముగ్గుల పోటీ" కార్యక్రమం నిర్వహించనైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కవయిత్రి ,జీవన వీణ పుస్తకం రచయిత్రి సంకపల్లి కీర్తన రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజానికి తలమానికాలు అని అన్నారు. పుస్తకాలు దారి దీపాలు ,అవి అజ్ఞానపు సమాజానికి వెలుతురుని ఇచ్చే కాంతి కిరణాలు అని కొనియాడారు. తెలియని ప్రపంచాన్ని మనకు చూపించి, మన నడవడిక ఆలోచనలు సక్రమమార్గంలో పయనించడానికి పుస్తకానికి మించిన సాధనం, ఏది లేదంటూ ఇవాళ మహిళలు ఆకాశంలో సగం అనంతకోటి నక్షత్రాల్లో సగం అని చెప్పి అన్ని రంగాల్లో ముందు ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్స్ జి విజయేందర్ సిహెచ్ రవి రుద్రారపు వీరేందర్ బొడ్డుపల్లి



భూలక్ష్మి అబ్బ గాని భాస్కర్ హిమబిందు ఆర్ ఏ సూరజ్, బాలాజీఆర్ సి విజ్ఞాన్, గ్రంథాలయ పాఠకులు, పుస్తక ప్రియులు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొనగిరి.శంకర్ జ్యోతి వివాహ మహోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు









### లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో

తొర్రూరు నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన కోశాధికారి భోనగిరి శంకర్ జ్యోతిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు

స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నూతనంగా నిర్మించిన హాలుకు 15వేల రూపాయల విలువ గల పది ఫ్యాన్లను బహుకరణ చేయనైనది .ఉదయం 9 గంటలకు సకల దేవతలకు నిలయమైన స్థానిక గోశాలలో గోవులకు 5000 రూపాయల విలువగల ఒక ట్రాక్టర్ గడ్డిని వితరణ చేయనైనది.ఉదయం 10 గంటలకు కుమ్మరి కుంట్ల ఉన్నత పాఠశాలలో 8 వేల రూపాయల విలువ గల పోడియం ను విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య గారికి లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి చేత అందించడమైనది.మంగళవారం భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు అందించి వారి గొప్పతనాన్ని వివరించనైనది.మధ్యాహ్నం ఒంటిగంటకు మహబూబాబాద్ రోడ్డు లోని హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో సుమారు 600 మందికి మధ్యాహ్నం భిక్ష (అన్న ప్రసాదం) అందించనైనది ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేసినందుకు వెంకటేశ్వర భక్తులు గోశాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మరి కుంట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం అయ్యప్ప భక్తులు శంకర్ జ్యోతిలను దీవించి శుభాకాంక్షలు తెలుపునైనది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ లయన్ సురేష్ లయన్ డాక్టర్ కుమారస్వామి లయన్ వజిన్ పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కుల గణన 90శాతం పూర్తి




తొర్రూరు నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణన కార్యక్రమం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డుకు చెందిన 331 కుటుంబాలకు సర్వే కార్యక్రమం రెవిన్యూ అధికారులు కేటాయించగా ఎన్యుమరేటర్‌లు రేవెల్లి .శిరీష ,సతీష్ కుమార్ ,ఉపేంద్ర ముగ్గురు కలిసి 331 కుటుంబాలలో 291 కుటుంబాలకు సర్వే 90శాతంపూర్తి చేసి మంగళవారం అధికారులకు అందిస్తామని తెలిపినారు. కొన్ని కారణాలవల్ల కొందరు అందుబాటులో లేకపోవడం వల్ల చేయలేకపోయామని ఎన్యుమరేటర్స్ తేలిపినారు.

### సెట్ లో అర్హత సాధించిన కూటికంటి మధు



ఇనుగుర్తి, నవంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం సెప్టెంబర్ లో నిర్వహించిన సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్) ఫలితాలు ఇటీవలే విడుదల కాగా కెమిస్ట్రీ సబ్జెక్ట్ విభాగంలో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కూటికంటి మధు ఇందులో అర్హత సాధించారు.కెమిస్ట్రీ విభాగం పరీక్షలో 2727 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 2211 మంది ఉత్తీర్ణత సాధించిగా అందులో నుండి 5.88 శాతంతో చివరగా రాష్ట్ర వ్యాప్తంగా 130 మంది మాత్రమే అర్హులయ్యారు.అయితే ఈ అర్హత పరీక్ష రాయాలంటే పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయి ఉండాలి.ఈ పరీక్షలో అర్హత సాధిస్తే డిగ్రీ,పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేయుటకు అర్హులవుతారు.

# జీతం లేకుండా పనిచేసిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ



### ఎమ్మెల్యేభూక్య మురళి నాయక్ స్వర్గీయఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే.

నెల్లికుదురు నవంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అనిమహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళినాయక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోభారతదేశతొలిమహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలలో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిఎమ్మెల్యే మురళి నాయక్ నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ 1966 నుండి1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు1980లో నాలుగవ పర్యాయంలో మహిళా ప్రధానమంత్రిగా పనిచేశారని,జీతం తీసుకోకుండాపనిచేసిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అనికొనియాడారు.ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిదేశాన్ని ముందుకు నడిపినమహా నాయకురాలిగాగుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలనితొందరలోనే ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లుఅందజేసే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డిసిసి ఉపాధ్యక్షులు,మండల పార్టీ నాయకులు,మాజీవైస్ ఎంపీపీలు,మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని జన్మదిన వేడుక



ఇనుగుర్తి, నవంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మంగళవారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 107 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,కొట్టం మహేందర్,ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న,బైరు అశోక్,మీటు నాయక్,నాగెల్లి సుధీర్,వల్లంల మురళి,చరణ్ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగరాజును పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు



మరిపెడ,నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల జర్నలిస్ట్ నాగరాజు గత కొన్ని రోజుల ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజును పరామర్శించి ధైర్యం చెప్పి 2000 ఆర్థిక సహాయాన్ని అందజేసిన మహబూబాబాద్ టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాగరాజు శాస్త్ర చికిత్స కోసం కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తో మాట్లాడి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందేలా చూశాను అని అన్నారు.జర్నలిస్టులకు కార్పొరేటర్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందజేసిన కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేకు కు టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రసాద్,యూనియన్ నాయకులు కొండలరావు, రాజశేఖర్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం

**లయన్స్ టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్.**




తొర్రూరు నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా ప్రతిరోజు నిత్యం గ్రామాలు పట్టణాలు నగరాలను శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ వరల్డ్ టాయిలెట్స్ డే ను పురస్కరించుకుని మన తొర్రూరులోని మున్సిపాలిటీలో పనిచేస్తూ ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి పని ప్రారంభించి ఏలాంటి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసే పారిశుద్ధ కార్మికులను టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఎంతో కష్టపడి పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను గుర్తించడం టీచర్స్ క్లబ్ కి సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్ మరియు క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింతారామయ్య పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద వేసిన రోడ్డు తోనే ప్రమాదం







### దేవనూరు గుట్టలను కాపాడవలసిన బాధ్యత అందరిదీ

### సర్వేలు ఎన్నిసార్లు చేసినా భూభాగం పెరగదు అంటున్న స్థానికులు

ధర్మసాగర్ నవంబర్ 19 (మేజర్ న్యూస్)బీ నాయకులు జిల్లా అధికారులు ఫారెస్ట్ అధికారులు అంతా కలిసి జాయింట్ సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారని రైతులు అంటున్నారు. జాయింట్ సర్వే పేరుతో ఐదుసార్లు సర్వే జరిగితే భూమి పెరుగదు,తరిగి పోదు కదా అంటూ నష్టపోతున్న రైతులు పెదవి విరుస్తున్నారు. గతంలో ఇనుపరాతి గుట్టలకు దారి ఉండేది కాదని, పలుగురాళ్లతో ఎత్తైన కొండతో ఈ ప్రాంతమంతా మంగ ముళ్లపదలతో నిండి ఉండేదని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పేరుతో ఈ ప్రాంతానికి రోడ్డు వేయడంతోనే చిక్కంతా వచ్చి పడిందని పలువురు ఈ రోడ్డు వేసిన తర్వాత కొంతమంది ఐరన్ ఓర్ ను తరలించే ప్రయత్నం చేశారని నేటికీ అక్రమంగా మట్టిని తరలిస్తుంటారని రెవెన్యూ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ ఫారెస్ట్ అధికారులు కానీ పంచాయతీ సిబ్బంది గానీ వారిని అడికోకుండా ఉంటారని అనుకుంటున్నారు.అయితే ఈ ప్రాంతంలో గతంలో అమ్రపాలి కలెక్టర్ ఉండగా విద్యార్థిని విద్యార్థులు ట్రెక్కింగ్ చేసేవారని రైతులు తెలిపారు. ప్రభుత్వపరంగా మా భూములపై ఎలాంటి ఒత్తిడి గతంలో ఉండేది కాదని అయితే ఫారెస్ట్ అధికారులు మాత్రమే మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుపుతున్నారు. ప్రభుత్వపరంగా 3 750 ఎక మాత్రమే తమ్ముడు గెజిట్ కోసం పంపించిన విషయం అందరికీ తెలిసిందే. దానికి తోడు నేడు 3975 ఎకరాలు కావాలంటూ పేపర్ల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారని అంటున్నారు. ఫారెస్ట్ భూములు ఎంత మేరకు ఉన్న 3975 ఎకరాలు ఉన్న, 3750 ఎకరాలు ఉన్నప్పటికీ తమ పట్టా భూములు తమకే ఉంటున్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తేడాలు ఎక్కడున్నాయంటే కొత్త పెల్లికి చెందిన 460-25, గెజిట్లో పొందుపరచగా నేడు 594 ఎకరాలుగా చూపిస్తున్నారని అన్నారు. ఆమె రా 675-08 ఎకరాలు చూపించగా పేపర్ ద్వారా 560 ఎకరాలని అంటున్నారని దేవునూర్ విస్తీర్ణం 1220-10 కాగా పేపర్ ప్రకారంగా 1095 ఎక రాలుగా, ముప్పారం గెజిట్లో 974-11 కాగా పేపర్లో 906, ఎర్రబెల్లి గ్రామంలో 437-26 గెజిట్ లో ఉండగా పేపర్ పై 820గా చూపెట్టడంతోనే గొడవ అంతా మొదలైందని అంటున్నారు. ఈ గెజిట్ 19 67లోనే కేంద్ర ప్రభుత్వానికి ఫారెస్ట్ శాఖ సమర్పించిందని అప్పటి డిఎఫ్ఓ కలెక్టర్ ఆదేశానుసారంగా ఇదంతా జరిగిందని తెలిపారు. ఫారెస్ట్ భూములపై కన్నువేశారన్న అపవాదులు తొలగించుకుందేందుకై సదరు అక్రమ దారులుగా అనుకుంటున్నావా అంతా కోర్టు లకు ఎక్కగా వారి తరఫున జడ్జిమెంట్లు వచ్చినప్పటికీ కోర్టు ఆర్డర్లను, పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్లను సైతం సదర్ ఫారెస్ట్ అధికారులు బెఖాతరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వే నంబర్లు ఒక విధంగా ఉండగా సర్వే నెంబరు లేని వారిని సైతం ఫారెస్ట్ వారు ఇబ్బంది పెడుతున్నారని తెలుపుతున్నారు. ముప్పారం గ్రామానికి చెందిన 810, 811, 812,814/ఏ,814/బి,815 ఈ విధంగానే దేవనూరుకు సంబంధించిన సర్వే నెంబర్లు వరుసగా 536, 530,531,532,533,534,535,458,459,608,627,628,629,630,631,632,633,634,635,636,637,415 మాత్రమే ప్రభుత్వం ఉందని కోర్టు ఆర్డర్ చేసినట్లుగా చెబుతున్నారు. వీటిని స్వయంగా ఫారెస్ట్ అధికారులు కోర్టుకు సబ్మిట్ చేసినట్లుగా అంటున్నారు. ఫారెస్ట్ వారికి రెవెన్యూ వారికి సయోధ్య లేకనే రైతులమంతా ఇబ్బంది పడుతున్నామని తెలుపుతున్నారు. రాజకీయంగా ఎవరి ప్రదేశాలు వారికి ఉంటాయని వారి ప్రయోజనాల కోసం నిజమైన లబ్ధిదారులను తికమక పెట్టరాదని రైతులు కోరుతున్నారు. తాము కూడా ముప్పారం గ్రామ ప్రజలు అంటున్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాలతో నిజమైన లబ్ధిదారులను నష్టపోకుండా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలు పట్టించుకోని మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. గతంలో పనిచేసిన రాజయ్య సైతం రైతుల పక్షాన ఉండి తెలంగాణ పాస్ బుక్కులు, రైతుబంధు ద్వారా నగదును అందించిన విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు మరిచిపోరని అంటున్నారు. ఇరువురు నాయకులు ఒక్కటై మా భూములు మాకు ఇప్పించినట్లైతే సదా రుణపడి ఉంటామని వారు ప్రాథేయ పడుతున్నారు. నిజమైన రైతులతోపాటు ఆక్రమణలకు పాల్పడుతున్నారన్న అపవాది మూట కట్టుకున్న వారు లేకపోలేరని ప్రజలు అంటున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



తొర్రూరు నవంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య) హన్మకొండ ఇంది రా మహిళా శక్తి సభకి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ని హెలి ప్యాడ్ వద్ద సహచర ఎంఎమ్మెల్యే లతో కలిసి స్వాగతం పలికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి .

## ప్రతి ఒక్కరూసభ్యత్వ నమోదుసహకరించాలి

### జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



నెల్లికుదురు నవంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని జామతండాలోభూత్ అధ్యక్షులు భావ్ సింగ్ ఆధ్వర్యంలోజిల్లా కార్యవర్గ సభ్యులు చందు రాజు యాదవ్ తో కలిసిమంగళవారం బిజెపి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూకేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపలు సంక్షేమ పథకాలలో అభివృద్ధిచేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటేకూడా బిజెపికి అందరూ సహకరించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ బిజెపిలోసభ్యత్వ నమోదు చేసుకోవాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు యుగేందర్,యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## విజయోత్సవ సభకు తరలి వెళ్లిన కొత్తగూడ కాంగ్రెస్ శ్రేణులు



కొత్తగూడ నవంబర్ 19(మేజర్ న్యూస్ (సూర్య ) హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభకు కొత్తగూడ గంగారం మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా కూడా జై కాంగ్రెస్ అంటూ నినాదాల తో ర్యాలీ నిర్వహించి వాహనాలలో భారీగా వెళ్లారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడ, గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, పీసీసీ సభ్యులు చల్ల నారాయణరెడ్డి,మాజీ జడ్పీటీసీ పుష్పలత, మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్,వైస్ ఎంపీపీ జంపయ్య,జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను,జిల్లా నాయకులు రాజాం సారంఘం,వేణు,ప్రశాంత్, రంజిత్ సురేష్, మండల నాయకులు గ్రామ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## దొంగల హల్ చల్ పట్టపగలే ఓ ఇంట్లో చోరీ

కొత్తగూడ నవంబర్ 19(మేజర్ న్యూస్ (సూర్య) కొత్త గూడ మండలంలోని ముస్మి పెద్ద తండకి చెందిన లునవత్ చందర్ అనే ఉపాధ్యాయుడీ ఇంట్లో పట్టపగలే దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తాము పనుల నిమిత్తం బయటికి వెళ్లగా ఎవరు లేని సమయం చూసి పట్టపగలే తాళం పగలు కొట్టి ఇంట్లో ఉన్న తులం బంగారం, 20,000 రూపాయలు చోరీ చేసి దుండగులు ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపాడు. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై పి. కుశ కుమార్ ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భ్రమరాంబిక అమ్మవారికి అభిషేకాలు అన్నపూజ





### భ్రమరాంబిక అమ్మవారికి అభిషేకాలు అన్నపూజ ఒడిబియ్యం

### సమైక్యత కోసమే కార్తీక వనభోజనాలు

### - ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ



దేవరుప్పుల నవంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య):హిందూ సమాజానికి కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ అన్నారు. మంగళవారం వాసవి వనిత (వైశ్యులు) సంఘం సభ్యులు శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారికి కార్తీక మాసం పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నపూజ చేశారు. అమ్మవారికి పసుపు కుంకుమ గాజులు బియ్యం పండ్లు సమర్పించి సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎవరి బిజీలో వారు ఉండి స్థానికంగా ఉండే ఆలయాలకు కూడా వెళ్లే సమయం దొరకపోవచ్చు. ఇలా బృందంగా ఏర్పడి సమయం వెసులుబాటు చేసుకుని ఆలయాలలో పూజలు నిర్వహిస్తే భక్తిలతో కూడిన చైతన్యం కలుగుతుందని ఐక్యత కూడా ఏర్పడి పరస్పరం సంబంధాలు దృఢమవుతాయని, ఎవరికి వారు ఉంటే ఏముంటుంది..? ఇతరులను పరికరిస్తేనే ఒకరి గురించి ఒకరికి తెలిసి స్నేహబంధాలు పెరుగుతాయని, వయస్సు సామాజిక హెూదా ఆర్థిక స్థితిగతులను పక్కనపెట్టి సరదాగా స్నేహితులతో కలిసి జరిపే ఇలాంటి సామూహిక కార్యక్రమాల వల్ల ఆనందంతో పాటు స్నేహితులతో కలిసి స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతామని ఎక్కువ సంతోషంగా గడుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్క అనంతలక్ష్మి నవమాల గీత బుక్క జయశ్రీ బెలిదే సోమలక్ష్మి యామ మణిపూజ వనమాల ఉమ బుక్క రమాదేవి వాసవి వనిత సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా ఇంధీరా గాంధీ 107వ జన్మదిన వేడుకలు.





కొత్తగూడ నవంబర్ 19(మేజర్ న్యూస్ (సూర్య )భారతదేశ మొదటి మహిళామాజీ ప్రధాని ఇంధీరా గాంధీ 107వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో కొత్త గూడ మండల కేంద్రంలో మంగళ వారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు వజ్జసారయ్య మాట్లాడుతూ.. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని, ఇందిరమ్మ కలలు కన్న రాజ్యాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపెడుతుందని , సారయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పి సి సి సభ్యులు చల్లా నారాయణ రెడ్డి, మాజీ జడ్ పి టి సి పులుసం పుష్పలత, మాజీ ఎంపీపీ బానోత్ విజయ్, రూప్ సింగ్,మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను,మాజీ సర్పంచ్ ఈర్ప రాజేశ్వర్ ,రాజాం సారంగం ,జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, సుంకర బోయిన మొగిలి,వైస్ ఎంపీపీ కాడ బోయిన జంపయ్య,నోముల ప్రశాంత్, రంజిత్,బీరవెల్లి సతీష్,దేశ్య, బాలు, అన్ని గ్రామ పార్టీ ల అధ్యక్షులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టానికి తగ్గ ఫలితం దక్కకుండా పేదవాడి శ్రమ దోపిడీకి గురవుతుంది










## ప్రజా పోరాటాలతో దోపిడిని రూపుమాపడమే ఎర్రజెండా లక్ష్యం

## మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుంది

## కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలమెల్లదీస్తుంది

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

దేవరుప్పుల నవంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య):దేశంలో పేదవాడి శ్రమ దోపిడీకి గురవుతుందని కష్టానికి తగ్గ ఫలితం దక్కేవరకు సిపిఎం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల పరిధి సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్స్ సిపిఎం ఐదవ మండల మహాసభ నిర్వహించారు. ఈ సభ సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిరాజుల నారాయణ అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని మోకు కనకారెడ్డి ఎగురవేశారు. వారు మాట్లాడుతూ పార్టీలో పనిచేసే కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. శ్రమకు దగ్గ వేతనం దక్కాలంటే అసంఘటిత కార్మికులంతా సంఘటితంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ప్రజాసంక్షేమాన్ని ఎప్పుడో మరిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా సంవత్సరం గడుస్తున్న పేదవాడి ఆశలు ఆకాంక్షల దగ్గ కృషి చేయకుండా ప్రభుత్వం మాటలతో కాలమెల్లదిస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రేషన్ కార్డులు వితంతు పెన్షన్స్ కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లు వెంటనే నిర్మించి ఇవ్వాలని వారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామాలలో ఏరు లై పారుతున్న మద్యంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై ప్రభుత్వానికి పట్టింపు లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, మునిగల రమేష్, చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ, సిఐటియు నాయకులు బత్తిని వెంకన్న, బస్వ రామచంద్రం, వెంకట్ రెడ్డి, చింత మైసయ్య కొప్పుల ఉప్పలయ్య, ఐలపురం నరసమ్మ, గడ్డం యాదగిరి, పయ్యావుల బిక్షపతి, రాపాక రంగయ్య యాదిరెడ్డి మాధవరెడ్డి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో అఘోరి నాగసాదు



వరంగల్ ప్రతినిధి నవంబర్19 మేజర్ న్యూస్(సూర్య)అఘోరి నాగసాదు స్మశాన వాటిక లో ప్రత్యక్షమై నగర ప్రజలను భయాందోళన గురి చేసింది. మంగళవారం ఖిలా వరంగల్ మండలం బెస్తం చెరువు గ్రామ స్మశాన వాటిక లో రాత్రి పూట అఘోరి నాగసాదు స్మశాన వాటిక లో పడుకుని ప్రత్యక్షమయ్యారు. స్మశాన వాటిక లో ఉన్న బూడిదను ఒంటి పై చల్లుకొని వింత వింతగా ప్రవర్తించారు. అఘోరి చేస్తున్న వింత ప్రవర్తన తో వీక్షకులు భయాందోళనకు గురైయ్యారు.అఘోరి నాగసాదు స్మశాన వాటిక లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న చుట్టు గ్రామాల ప్రజలు భారి సంఖ్య లో సంఘటన స్థలానికి చేసుకుంటున్నారు.అఘోరి నాగసాదు మొన్న మామునూర్ స్మశాన వాటిక లో ప్రత్యక్షమై కాలినడకన భద్రకాళీ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన విషయం మరువక ముందే మళ్లి మామునూర్ శివారు బెస్తం చెరువు స్మశాన వాటికలో పడుకుని ప్రత్యేక్షం కావడం తో నగర ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పదే పదే మామునూర్ చుట్టు ప్రక్కల గ్రామాల పై అఘోరి నాగసాదు రావడం వెనుక కారణం ఏంటని నగర ప్రజలు గుసగుస లాడుతున్నారు.

# విద్యార్థులు మేధస్సును పెంపొందించుకోవాలి

## - ఆదర్శ గ్రంథాలయ చైర్మన్ మాన్యపు బిక్షపతి




దేవరుప్పుల నవంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య):ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచి తమ మేధస్సును పెంచుకోవాలని ఆదర్శ గ్రంథాలయ చైర్మన్ మాన్యపు బిక్షపతి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన గ్రంథాలయ ముగింపు వారోత్సవాల్లో విద్యార్థులకు క్విజ్, ఎస్సే రైటింగ్ మహిళా సాధికారతపై స్పీచ్ తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలు పరీక్ష నిర్వహించి అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇటీవల నూతన ఉపాధ్యాయులుగా నియమితులైన కాసాని సోమన్నను గ్రంథాలయ చైర్మన్ ఆదర్శ యువమండలి అధ్యక్షులు తదితరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యువ మండల అధ్యక్షులు కారుపోతుల సందీప్ నల్ల ఉమేష్ దుబ్బ రాజశేఖర్ గౌడ్ మెండగుజ్జుల భాస్కర్ పెద్దగోని రాజు గోడిశాల సురేష్ కారుపోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో అన్ని వర్గాలకు ప్రయోజనం




## కుల గణనపై కేంద్రం ద్వంద వైఖరి

## మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య:బీసీ కులగణనతో వెనుకబడిన వర్గాల్లో సామాజిక మార్పు రానున్నదని, అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం హన్మకొండ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, జర్నలిజం విభాగ అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో కుల గణన-సామాజిక న్యాయం అనే అంశంపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిష్ పరిపాలన కాలంలోనే దేశంలో కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కులగణన చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాజకీయం లేకుండా ప్రజాస్వామ్యం లేదని మంచి చెడు ఆలోచించి ప్రజల మనోభావాలు కనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. మత, కులరహిత సమాజాన్ని ఆశించేవాన్ని నేనని, కానీ నేడు వాటి ఆదిపత్యమే కొనసాగుతున్నదన్నారు. సమాజ మార్పు కోసం రాజ్యాంగంలో ఇంకా మార్పులు రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరారని గుర్తు చేశారు. ఉన్న రాజ్యాంగాన్ని సంరక్షించుకోవాలని ధోరణి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజల్లో వచ్చిన మార్పు కనుగుణంగా సర్వే చేస్తున్నదన్నారు. కులగనన సమాచారం అనేది ఒక టార్చ్ లైట్ గా పనిచేస్తుందని, ఏ వర్గం జనాభా ఎంతో చెప్పటానికి శాస్త్రీయంగా ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. కుల గణన పై కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని, కొన్ని రాష్ట్రాల్లో ఒప్పుకొని ఇతర రాష్ట్రాల్లో వద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతించాలన్నారు. కేంద్రం ఏం చేస్తుందో.. రాష్ట్ర పరిధి ఏంటి అనే విషయాలను తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కుల గణన అమలు చేయడం కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. సర్వే అనంతరం దానిని ఆచరణలో పెట్టి అమలు చేస్తే ఫలితాలు వస్తాయన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో దేవాలయాలకు మహర్దశ తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య





ధర్మసాగర్ నవంబర్ 19 (మేజర్ న్యూస్)బీఆర్ఎస్ ప్రభుత్వంలో దేవాలయాలను ఎంతగానో అభివృద్ధి చేసుకున్నామని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. జనగామ జిల్లా చిలుపూరు మండలం చిన్న పెండ్యాల గ్రామంలో మంగళవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలోని పెద్ద పెండ్యాల దేవాలయానికి 12 లక్షలు, నష్కల్ గుడికి 12 లక్షలు, రాజవరం గుడికి 12 లక్షలు, చిన్న పెండ్యాల లోని ఆంజనేయ దేవాలయానికి 15 లక్షలు, శ్రీ భక్త మార్కండేయ గుడికి 12 లక్షలు మొత్తంగా 63 లక్షల రూపాయలను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసుకున్నామని దేవాలయాలపై ఎంత పైకం వేచించడం తన అదృష్టంగా భావిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.